# గవర్నమెంట్స్ - ప్రభుత్వాలు

భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఎంచుకున్నారు. పార్లమెంట్‌కు బాధ్యత వహించే మంత్రిమండలి ప్రభుత్వం ఉండడం భారత రాజకీయ పరిస్థితులకు శ్రేష్టమని భావించడం దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇంగ్లాండ్‌లో ఉన్న 'వెస్ట్ మినిస్టర్' (West Minister) పద్ధతిని కొద్ది మార్పులతో దేశంలో కొనసాగించారు. భారత్‌లో వంద సంవత్సరాలకు పైగా బ్రిటీష్ పార్లమెంటరీ పాలన కొనసాగడం వలన ప్రజలు ఆ వ్యవస్థకు అలవాటు పడడం అధ్యక్ష తరహా పాలన విధానాన్ని అనుసరించడంలో కొన్ని ఇబ్బందులు బ్రిటన్ తరహా పార్లమెంటరీ వ్యవస్థకు కొనసాగించడానికి తార్కిక, వాస్తవిక కారణాలుగా పేర్కొనవచ్చు.

పార్లమెంటరీ వ్యవస్థలో శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖ మధ్య సన్నిహితసంబంధం ఉంటుంది. రెండింటి మధ్య 'అధికార మిళితం' (Fusion of Powers) ఉంటుంది. అంటే కార్యనిర్వాహకశాఖ (మంత్రిమండలి) శాసనశాఖ నుంచి ఏర్పడుతుంది. శాసనశాఖ విశ్వాసం (మెజార్టీ) ఉన్నంతవరకే ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. అలాగే ప్రభుత్వం తన తప్పొప్పులకు శాసనసభకు బాధ్యత వహిస్తుంది. అందుకే పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ''బాధ్యతాయుత ప్రభుత్వం'' అని కూడా అంటారు. రెండు రకాలైన అధిపతులు ఉండడం ఈ వ్యవస్థ మరో విశేషం. రాజ్యాంగపరంగా అన్ని అధికారాలు రాష్ట్రపతికి సంక్రమించినా, వాస్తవానికి వాటిని వినియోగించేది లేదా చెలాయించేది ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రి మండలి. అందుకే భారత రాష్ట్రపతిని ''నామమాత్ర అధిపతి'' (Nominal Head)గా, ప్రధాన మంత్రిని వాస్తవ అధిపతి (Real Head)గా పరిగణించడం జరుగుతుంది. ఇదే విధంగా రాష్ట్రస్థాయిలో కూడా గవర్నర్ నామమాత్ర అధిపతి, ముఖ్యమంత్రి వాస్తవ అధిపతిగా చెలామణి అవుతారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్మాణం

భారత రాజ్యాంగం ఐదవ భాగంలో (పార్ట్-5) ప్రకరణ 52 నుంచి 78 వరకు కేంద్ర ప్రభుత్వ నిర్మాణం, అధికారాలను గురించి వివరించారు. కేంద్ర కార్యనిర్వాహక వర్గంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, మంత్రి మండలి, అటార్నీ జనరల్ ఉంటారు. రాజ్యాంగంలో రాష్ట్రపతికి సంబంధించి ''అధినేత'' (Head) 'ముఖ్యకార్యనిర్వాహకుడు' (Chief Executive) అనే పదాలు ప్రయోగించనప్పటికి రాష్ట్రపతి పేరుతోనే పరిపాలన కొనసాగడం వలన వాడుకలో రాష్ట్రపతే ''దేశాధిపతి'', ''రాజ్యాంగపరమైన అధిపతి''గా పరిగణించాల్సి ఉంటుంది. భారత జాతి గౌరవ ప్రతిష్టలకు ప్రతీకగా రాజ్యాంగ సంరక్షుకుడిగా, సర్వసైన్యాధ్యక్షుడుగా పార్లమెంట్‌లో అంతర్భాగంగా ఉంటాడు.

## భారత రాష్ట్రపతి – ఎన్నిక, అర్హతలు

SAKSHI

**అర్హతలు:** ప్రకరణ 58 ప్రకారం రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తికి కింది అర్హతలు ఉండాలి. వీటిని రాజ్యాంగమే నిర్ణయించాలి. అర్హతలకు సంబంధించి సవరణలను పార్లమెంట్ ప్రత్యేక మెజార్టీ ద్వారా చేయవచ్చు. అర్హతలకు సంబంధించి ఇంతవరకు ఎలాంటి రాజ్యాంగ సవరణ చేయలేదు కాని షరతులకు సంబంధించి సవరణ చేశారు.

ఎ. భారత పౌరుడై ఉండాలి (సహజ లేదా సహజీకృత పౌరసత్వ తేడా లేదు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయాలంటే అక్కడ జన్మతః పౌరుడై ఉండాలి)

బి. 35 సంవత్సరాలు నిండి ఉండాలి. (ఎన్నికల నోటిఫికేషన్‌లో ఇచ్చిన తేదీ నాటికి)

సి. ఆదాయం వచ్చే ప్రభుత్వ పదవిలో ఉండరాదు. (దీనికి కొన్ని మినహాయింపులున్నాయి. అప్పటికీ పదవిలో ఉన్న రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్, ప్రధానమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేయకుండానే పోటీ చేయవచ్చు. ప్రభుత్వోద్యోగులు మాత్రం తమ పదవులకు రాజీనామా చేసి పోటీ చేయాలి)

డి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతుడై ఉండాలి.

ఇ. నేరారోపణ రుజువై ఉండరాదు.

ఎఫ్. దివాళా తీసి ఉండరాదు.

జి. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి కావాల్సిన ఇతర అర్హతలు ఉండాలి.

## షరతులు (Conditions)

రాష్ట్రపతిగా పోటీ చేసే అభ్యర్థి కొన్ని షరతులను పూర్తి చేయాల్సి ఉంటుంది. 1997లో రాష్ట్రపతి, ఎన్నిక సవరణ చట్టం ద్వారా వీటిని నిర్ణయించారు. అనవసరపు పోటీని, అనామకంగా పోటీ చేసే అభ్యర్థుల బెడదను నివారించడమే ఈ షరతుల ముఖ్య ఉద్దేశ్యం.

ఎ. అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని 50 మంది నియోజగణ సభ్యులు (ఎంపీలు లేదా ఎమ్మెల్యేలు) ప్రతిపాదించాలి. మరొక 50 మంది సభ్యులు అభ్యర్థిత్వాన్ని బలపరచాలి.

బి. అభ్యర్థి నామినేషన్ పత్రంతో పాటు రూ. 15000/- ధరావత్తుగా రిజర్వ్ బ్యాంకు పేరుతో డిపాజిట్ చేయాలి.

పోలై చెల్లిన ఓట్లలో 1/6 వంతు ఓట్లు అభ్యర్థికి వస్తే డిపాజిట్ వాపస్ వస్తుంది లేదా గల్లంతు అవుతుంది.

**ఎన్నిక పద్ధతి:** ప్రకరణ 54 ప్రకారం రాష్ట్రపతి ఎన్ని పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. సామాన్య ఓటర్లకు ఎన్నికతో సంబంధం లేదు. రాష్ట్రపతిని ఎన్నుకోవడానికి ప్రత్యేక నియోజకగణం (Electoral College) ఏర్పాటు చేస్తారు. ఇందులో పార్లమెంట్‌కు ఎన్నికైన సభ్యులు, రాష్ట్ర విధానసభకు ఎన్నికైన సభ్యులతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ శాసనసభ, పాండిచ్చేరి శాసనసభ్యులు ఓటర్లుగా ఉంటారు. ఈ ప్రత్యేక ఓటర్లు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఒక ఓటు బదలాయింపు విధానంలో (Proportional Representation by

means of single Transferable Note) రాష్ట్రపతిని ఎన్నుకొంటారు.

**ఎంపీ, ఎమ్మెల్యేల ఓట్ల విలువ గణన పద్ధతి:** సాధారణ ఎన్నికలలో ఒక వ్యక్తికి ఒక ఓటుతో ప్రతి ఓటరు ఓటు విలువ సమానంగా ఉంటుంది. (One Person "One Vote" One Vote "One Value") కాని రాష్ట్రపతి ఎన్నికలలో వైవిధ్యం ఉంటుంది. ఓటు విలువను ప్రత్యేక సూత్రం ద్వారా లెక్కిస్తారు.

$$\text{ఎమ్మెల్యే ఓటు విలువ} = \frac{\text{రాష్ట్రం మొత్తం జనాభా}}{\text{ఎన్నికైన విధాన సభ సభ్యుల సంఖ్య}} \times \frac{1}{100}$$

1971 సంవత్సరం జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుంటారు. ప్రతి రాష్ట్ర జనాభా వేర్వేరుగా ఉంటుంది కాబట్టి విధానసభ సభ్యుని ఓటు విలువ మారుతుంది. ఉదాహరణకు 1971 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా 4,36,24,000

$$= \frac{4362400}{29} \div 1000 = 148$$

ఈ ఎమ్మెల్యే ఓటు విలువ

ఈ విధంగా ప్రతి రాష్ట్ర జనాభా ప్రాతిపదికగా ఎమ్మెల్యే ఓటు విలువను లెక్కగట్టడం జరుగుతుంది.

పార్లమెంట్ సభ్యుల ఓటు విలువ ఈ దిగువ తెలిపిన సూత్రం ప్రకారం లెక్కకట్టడం జరుగుతుంది.

$$\frac{\text{రాష్ట్రశాసనసభల మొత్తం ఓట్ల విలువ}}{\text{ఎన్నికైన పార్లమెంట్ సభ్యుల సంఖ్య}}$$

దేశంలో మొత్తం 4120 మంది ఎమ్మెల్యేలున్నారు. దేశంలో మొత్తం 4120 మంది ఎమ్మెల్యేలున్నారు. వారి మొత్తం ఓటు విలువ 5,49,474 కాబట్టి = 549474/776 = 708

ఒక ఎంపీ ఓటు విలువ 708కి సమానం.

ఎంపీల ఓటు విలువ రాష్ట్రాల వారీగా మారదు.

రాష్ట్రపతి ఎన్నికలో రెండు ప్రధాన సూత్రాలున్నాయి.

1. ఏకరూపత సూత్రం (Principle of Uniformity)
2. సామ్యతా సూత్రం (Principle of parity)

మొదటి సూత్రం ప్రకారం ఎమ్మెల్యే ఓటు విలువ ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది.

రెండవ సూత్రం ప్రకారం దేశంలో ఎంపీల ఓటు విలువ ఒకే విధంగా ఉంటుంది. మొత్తం ఎమ్మెల్యేల ఓటు విలువ దేశంలోని మొత్తం ఎంపీల ఓటు విలువకు దాదాపు సమానంగా ఉంటుంది.

ఎమ్మెల్యేల మొత్తం ఓటు విలువ 5,49,474

ఎంపీల మొత్తం ఓటు విలువ 5,49,408

రాష్ట్రపతి ఎన్నికకు రూపకల్పన చేసిన ఈ విధానం మన రాజ్యాంగ నిర్మాతల మౌలికతకు (originality)కి నిదర్శనం. ప్రపంచంలో ఏ రాజ్యాంగంలో ఇలాంటి పద్ధతి లేదు. రాష్ట్రపతి జాతికి ప్రాతినిధ్యం వహిస్తాడు.

రాష్ట్రపతిని పరోక్షంగా ఎన్నుకోవడానికి కారణం రాష్ట్రపతి నామమాత్ర అధిపతి కావడం, ఎన్నికల వ్యయం తగ్గించడం, రాజకీయ పార్టీల ప్రాబల్యాన్ని నిరోధించడం, రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్రపతి ఉంచడం.రాష్ట్రపతి ఎన్నికను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు.

## రాష్ట్రపతి ఎన్నిక – వివాదాలు

రాష్ట్రపతి ఎన్నిక వివాదాన్ని ప్రకరణ 71 ప్రకారం సుప్రీంకోర్ట్‌లోనే పరిష్కరించుకోవాలి. ఇది సుప్రీంకోర్ట్ ప్రారంభపరిధిలోకి వస్తుంది. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా మార్పులు చేశారు. అవి.

ఎ. రాష్ట్రపతిని ఎన్నుకొనే నియోజకగణంలో ఖాళీలు ఉన్నాయనే ప్రాతిపదికపై ఎన్నికలు వాయిదా వేయమని న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీలులేదు.

బి. రాష్ట్రపతి ఎన్నికను సవాలు చేసే అధికారం పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులకు లేదా నియోజకగణంలోని ఓటర్లకు మాత్రమే ఉంటుంది.

సి. రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ప్రకటిస్తే, రాష్ట్రపతి పదవిలో ఉండగా తీసుకొన్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలు చెల్లుబాటు అవుతాయి.

**రాష్ట్రపతి పునర్ ఎన్నిక:** ప్రకరణ 57 ప్రకారం రాష్ట్రపతి ఎన్ని పర్యాయాలు అయినా పదవికి పోటీ చేయవచ్చు. రాజ్యాంగపరంగా ఎలాంటి పరిమితి లేదు. కాని రాజకీయ సాంప్రదాయ ప్రకారం రెండు పర్యాయాల కంటే ఒకే వ్యక్తి రాష్ట్రపతి పదవిలో కొనసాగకూడదు. ఇంతవరకు డా.ఆర్.రాజేంద్రప్రసాద్ ఒక్కరే రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా పని చేశారు.

**పదవీ ప్రమాణ పద్ధతి:** ప్రకరణ 60 ప్రకారం రాష్ట్రపతిగా ఎన్నికైన అభ్యర్థి చేత సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి లేదా సీనియర్ న్యాయమూర్తి పదవి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి తన ప్రమాణాన్ని దేవుని పేరుతో గాని లేదా ఆత్మసాక్షిగా గాని చేస్తారు.

**పదవీ కాలం:** రాష్ట్రపతిగా ఎన్నికై, పదవీ ప్రమాణ స్వీకారం రోజు నుంచి 5 సంవత్సరాల కాలం పదవిలో ఉంటారు. రాష్ట్రపతి పదవిలో ఈ కింది సందర్భాలలో ఖాళీ ఏర్పడతాయి.

ఎ. పదవీకాలం పూర్తయినపుడు

బి. తన పదవికి రాజీనామా చేసినపుడు రాష్ట్రపతి తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి సంబోధిస్తాడు. ఒక వేళ ఉపరాష్ట్రపతి అందుబాటులో లేకపోతే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, అతడు

SAKSHI

అందుబాటులో లేకపోతే, సుప్రీంకోర్ట్ సీనియర్ న్యాయమూర్తికి సంబోధిస్తారు. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ కూడా తెలియపరచాలి.

సి. మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించినపుడు

డి. రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్ట్ తీర్పు చెప్పినప్పుడు

ఇ. మరణం

## రాష్ట్రపతి తొలగింపు విధానం – మహాభియోగ తీర్మానం (Impeachment Motion)

ప్రకరణ 61లో రాష్ట్రపతిని తొలగించే ప్రక్రియను పేర్కొన్నారు. దీనినే మహాభియోగ తీర్మానం అంటారు. ఇది ఒక క్వాసి జ్యుడిషియల్ పద్ధతి. ఈ పద్ధతిని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించడం జరిగింది.

''రాజ్యాంగ అతిక్రమణ'' అనే ఏకైక కారణం వల్ల రాష్ట్రపతి తొలగించబడతాడు. మహాభియోగ తీర్మాన ప్రక్రియను పార్లమెంట్ ఉభయసభలో ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు. అందుకుగాను ఏ సభలో ప్రవేశపెడుతున్నారో సభలోని మొత్తం సభ్యులలో 1/4వ వంతు సభ్యులు సంతకాలు చేసి, 14 రోజుల ముందస్తు నోటీసును రాష్ట్రపతికి ఇవ్వాలి. ఆ తరువాత తీర్మానం ప్రవేశపెట్టిన సభలో తొలగించే విషయంలో చర్య జరుగుతుంది. చర్చ తరువాత ఆ సభలోని మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు ఆ అభియోగాన్ని ఆమోదిస్తే మహాభియోగ ప్రక్రియలో మొదటి దశ పూర్తవుతుంది.

తరువాత మహాభియోగ తీర్మానం ఇంకో సభకు పంపడం జరుగుతుంది. ఈ దశలో సభ స్వయంగాగాని లేదా కమిటీ ద్వారా గానీ, రాష్ట్రపతిపైన పేర్కొన్న అభియోగాలపైన విచారణ జరుపుతుంది. ఈ సమయంలో రాష్ట్రపతి స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గానీ తన వాదన వినిపించవచ్చు. రెండో సభ కూడా మొత్తం సభ్యులలో 2/3 వంతు మెజార్టీతో మహాభియోగ తీర్మానాన్ని ఆమోదిస్తే ఆమోదించిన రోజు నుంచి రాష్ట్రపతిని తొలగించినట్లు ప్రకటిస్తారు.

మహాభియోగ తీర్మానం ద్వారా ఇంతవరకు ఏ రాష్ట్రపతి కూడా తొలగించబడలేదు

### మహాభియోగ తీర్మానం – కొన్ని లోపాలు

- రాష్ట్రపతి మీద అభియోగాలు విచారణ దశలో ఉన్నప్పుడు ఆ సమయంలో రాష్ట్రపతి తన పదవిలో కొనసాగవచ్చు. రాజ్యాంగ అతిక్రమణ అనే వాక్యానికి సరైన అర్థాన్ని రాజ్యాంగంలో పేర్కొనలేదు.
- రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని నామినేటెడ్ సభ్యులు తొలగింపు ప్రక్రియలో పాల్గొనవచ్చు.
- రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనే రాష్ట్ర విధానసభ సభ్యులకు తొలగింపు ప్రక్రియలో పాల్గొనే అవకాశం లేదు.
- మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించబడిన రాష్ట్రపతి తిరిగి పోటీ చేసే విషయంపై స్పష్టత లేదు.
- రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనే రాష్ట్ర విధానసభ సభ్యులకు తొలగింపు ప్రక్రియలో పాల్గొనే అవకాశం లేదు.
- మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించబడిన రాష్ట్రపతి తిరిగి పోటీ చేసే విషయంపై స్పష్టత లేదు.

### రాష్ట్రపతి జీతభత్యాలు:

- ప్రకరణ 59 ప్రకారం రాష్ట్రపతి జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది. వీటిని కేంద్ర ప్రభుత్వ

SAKSHI

సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. వీటిని ఎట్టి పరిస్థితులలోను తగ్గించడానికి వీలు లేదు.

- ప్రస్తుతం రాష్ట్రపతికి వేతనం నెలకు రూ. 1,50,000. ఇది కాక ఉచిత నివాసం, పదవీ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం, ఇతర సౌకర్యాలు కూడా ఉంటాయి.
- భారతదేశంలోను, విదేశాలలోను పర్యటించినపుడు రాజ్య గౌరవాన్ని పొందుతారు. అలాగే ప్రకరణ 361 ప్రకారం రాష్ట్రపతి ఏ న్యాయస్థానానికి జవాబుదారీ కాదు. అతని పదవీ కాలంలోని చర్యలకు ఏ న్యాయస్థానంలోను దావా వేయరాదు. రాష్ట్రపతికి సిమ్లాలోనూ, సికింద్రాబాద్‌లోను వేసవి విడిదులున్నాయి.

## రాష్ట్రపతి అధికారాలు – విధులు

రాష్ట్రపతి భారత గణతంత్ర రాజ్యాధినేత, దేశ మొదటి పౌరుడు, 53వ ప్రకరణ ప్రకారం కేంద్ర కార్యనిర్వాహణాధికారం రాష్ట్రపతికి ఉంటుంది. అతడు ఈ అధికారాలను రాజ్యాంగం ప్రకారం స్వయంగా కాని, తన కింది అధికారుల ద్వారాకాని నిర్వహిస్తాడు. రాష్ట్రపతి నిర్వహించే సమస్త అధికారాలు, కార్యనిర్వాహణాధికారం అనే భావనలోనే ఉంటాయని పేర్కొనవచ్చు. రాజ్యాంగంలో ఎక్కడా రాష్ట్రపతి అధికారాలను వివిధ రకాలుగా వర్గీకరించడం జరగలేదు. కాని సౌలభ్యం కోసం రాష్ట్రపతి అధికారాలను కింది విధంగా విభజించవచ్చు.

1. సాధారణ అధికారాలు – విధులు
2. అసాధారణ అధికారాలు

### సాధారణ అధికారాలు:

సాధారణ సమయాల్లో రాష్ట్రపతి నిర్వహించే విధులను సాధారణ అధికారాలని అనవచ్చు. వీటిని కింది విధంగా వివరించవచ్చు.

### కార్యనిర్వహణాధికారాలు (Executive Powers):

రాష్ట్రపతి భారత గణతంత్రానికి ప్రధాన కార్యనిర్వహణాధిపతి ప్రకరణ 74(1) ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి ప్రధానమంత్రి అధ్యక్షతన గల కేంద్రమంత్రి సలహా, సహాయంలో విధులను నిర్వహిస్తారు. తన కింది అధికారుల ద్వారా రాజ్యాంగం ప్రకారం అధికార నిర్వహణ చేయాలని 53వ ప్రకరణ తెలుపుతుంది.

ప్రకరణ 77 ప్రకారం కార్యనిర్వహణాధికారాలు రాష్ట్రపతి పేరు మీదే ప్రకటించాలని పేర్కొంటుంది. రాష్ట్రపతి పేరు మీదే ప్రకటించాలని పేర్కొంటుంది. రాష్ట్రపతి ఈ కార్యనిర్వహణాధికారం నిర్వహించడానికి అనేక నియామకాలు చేస్తాడు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం వారిని తొలగిస్తాడు. కార్యనిర్వహణాధికారాలను కింది విధంగా పేర్కొనవచ్చు.

- మంత్రి మండలి నియామకం (75)
- ప్రధానమంత్రి నియామకం 75 (1)
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తుల నియామకం (124)
- రాష్ట్ర గవర్నర్ల నియామకం (155)

- కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నియామకం (148)
- రాష్ట్ర హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల నియామకం (217)
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు, సభ్యుల నియామకం (316)
- అటార్నీ జనరల్ నియామకం 76(1)
- ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామకం (329(2))
- కేంద్ర పాలిత చీఫ్ కమిషనర్ల నియామకం (239)
- షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమ కమిషన్ అధ్యక్షుడు, సభ్యుల నియామకం (338)

ప్రకరణ 78 ప్రకారం కేంద్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాల సమాచారాన్ని తెలుసుకునే హక్కు రాష్ట్రపతికి ఉంది.

## శాసనాధికారాలు – విధులు (Legislative Powers) :

ప్రకరణ 79 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంట్‌లో అంతర్భాగం. రాష్ట్రపతి పార్లమెంట్‌లో ఏ సభలోను సభ్యుడు కాదు. అయినా అతనికి కింది శాసనాధికారాలున్నాయి.

- పార్లమెంట్ ఉభయసభలను సమావేశపరచడం – 85(1)
- ఏ సభా సమావేశాన్ని అయినా సమాపనం చేయడం – ప్రకరణ 85 (1), 85 (2)
- పార్లమెంట్ ఉభయ సభల మధ్య ప్రతిష్టంభన ఏర్పడితే దీనిని పరిష్కరించడానికి ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ప్రకరణ (108)
- లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేయడం (ప్రకరణ 331)
- రాజ్యసభకు 12 మంది నిష్ణాతులను నామినేట్ చయడం – ప్రకరణ 80 (3)
- పార్లమెంట్ సభ్యుల అనర్హతలను నిర్ణయించడం – ప్రకరణ 103.
- పార్లమెంట్ సభలను విడిగా గాని, సంయుక్త సమావేశంలో ఉన్నప్పుడు గాని ప్రసంగించడం – ప్రకరణ 87.
- పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్స్‌లు జారీ చేయడం – ప్రకరణ 123
- లోక్‌సభలో ఆర్థిక బిల్లులను రాష్ట్రపతి అనుమతితోనే ప్రవేశపెడతారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆర్థిక సంఘం నివేదికలను పార్లమెంట్ పరిశీలనకు పంపడం ప్రకరణ (151 (1), 323(1), 281)
- లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు నిర్వహించడానికి సబాధ్యక్షుడు లేనప్పుడు తాత్కాలిక సభాధ్యక్షులను నియమించడం ప్రకరణ (95(1), 91 (1)
- పార్లమెంట్ ఆమోదించిన బిల్లులను చట్టాలుగా కావడానికి ఆమోదం తెలపడం – ప్రకరణ 111
- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ రాష్ట్రాల సరిహద్దులు మార్చడం, కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం, రాష్ట్రాల పేర్లు మార్చడం మొదలైన వాటికి సంబంధించిన పార్లమెంట్ బిల్లులకు పూర్వానుమతి ఇవ్వడం – ప్రకరణ 3

SAKSHI

- రాష్ట్ర గవర్నర్ తనకు పంపించిన రాష్ట్ర బిల్లులను ఆమోదించడం లేదా తిరస్కరించడం ప్రకరణ 201.
- రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోద ముద్ర వేయడం – ప్రకరణ 368

## రాష్ట్రపతి – ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం (Ordinance Making Power) :

రాష్ట్రపతి – ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం శాసన అధికారాలలో అంతర్భాగం. ప్రకరణ 123 ప్రకారం పార్లమెంట్ ఉభయ సభలు సమావేశంలో లేనప్పుడు అత్యవసరంగా చట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే ఆర్డినెన్స్ రూపంలో చట్టాలు చేస్తారు. ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకే ఆర్డినెన్స్‌ను జారీ చేస్తారు. ఆ విధంగా జారీ చేసిన ఆర్డినెన్స్‌ను పార్లమెంట్ తిరిగి సమావేశమైన తరువాత ఆరువారాల లోపల ఆమోదించాలి. పార్లమెంట్ ఆమోదించిన తరువాత ఆర్డినెన్స్ సాధారణ చట్టం అవుతుంది. లేదంటే రద్దవుతుంది. రాష్ట్రపతి మరొక ఆదేశం తరువాత ఆర్డినెన్స్‌ను ఎప్పుడైనా రద్దు చేయవచ్చు.

రాష్ట్రపతికి ఉన్న ఆర్డినెన్స్ అధికారం పార్లమెంట్ శాసనాధికారంతో సమానంగా ఉంటుంది. అంటే పార్లమెంట్ ఏ జాబితాలో చట్టాలు చేస్తుందో ఆ అన్ని జాబితాలలోను రాష్ట్రపతి ఆర్డినెన్సు జారీ చేయవచ్చు. అయితే అవి పార్లమెంట్ శాసనాధికారానికి ప్రత్యామ్నాయం, సమాంతరం కాదు. సహసంబంధ అధికారమే. (Co-Executive Legislative Power).

1987లో కూపర్, యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు, రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం గురించి తీర్పు చెబుతూ, దురుద్దేశ కారణాలతో చేసిన ఆర్డినెన్స్‌ను న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చునని పేర్కొంది. అంటే ఆర్డినెన్స్ న్యాయసమీక్షకు గురి అవుతుంది. అలాగే డి.సి. వాద్వా వర్సెస్ బీహార్ (1987) కేసులో ఆర్డినెన్స్ జారీ చేసే అధికారంపై సమగ్రమైన, విస్తృతమైన తీర్పును వెలువరించింది. ఒక ఆర్డినెన్స్‌ని జారీ చేసిన తరువాత అందులో మార్పులు, చేర్పులు చేయకుండా యథాతథంగా దానిని కొనసాగిస్తూ మరొక ఆర్డినెన్స్‌ను, జారీ చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని అవి రాజ్యాంగంపై దాడిగా పేర్కొంది.

## రాష్ట్రపతి వీటో అధికారం (Veto Power):

వీటో అనే పదం లాటిన్ భాష నుంచి గ్రహించబడింది. ఆంగ్లంలో దానిని ఫర్బిడ్ (Forbid) అంటారు. వీటో అంటే తిరస్కరించే అధికారం. ఏదైనా బిల్లు కాని ప్రతిపాదన కాని పార్లమెంట్ ఆమోదించింది. తరువాత రాష్ట్రంలో ఆమోదానికి పంపితే ప్రకరణ 111 ప్రకారం బిల్లును ఆమోదించవచ్చు. బిల్లుపై ఆమోదాన్ని నిరాకరించవచ్చు. పునఃపరిశీలనకు పంపవచ్చు (ద్రవ్యబిల్లు తప్ప మిగతా బిల్లులను) బిల్లుపై మౌనం వహించవచ్చు.

ఆధునిక ప్రజాస్వామిక వ్యవస్థలో కింది వీటో అధికారాలు ఉన్నాయి.

1. అబ్సల్యూట్ వీటో
2. క్వాలిఫైడ్ వీటో

SAKSHI

3. సస్పెన్సివ్ వీటో
4. పాకెట్ వీటో

1. **అబ్సల్యూట్ వీటో (Absolute Veto):** ఏదైనా బిల్లును రాష్ట్రపతి తిరస్కరిస్తే ఎట్టి పరిస్థితుల్లో చట్టంగా మారదు. ఆ బిల్లు శాశ్వతంగా రద్దవుతుంది. రాష్ట్రపతి ఈ కింది సందర్భాలలో అబ్సల్యూట్ వీటోను వినియోగించవచ్చు.

- ప్రైవేట్ మెంబర్స్ బిల్లుల విషయంలో (మంత్రులు, శాసనసభ్యులు ప్రవేశపెట్టిన బిల్లులను ప్రైవేట్ బిల్లులంటారు)
- క్యాబినెట్ ఆమోదం పొందిన ప్రభుత్వ బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడి, రాష్ట్రపతి ఆమోదం తెలపకముందే మంత్రి మండలి రాజీనామా చేస్తే, కొత్తగా ఏర్పడిన మంత్రి మండలి, ఆ బిల్లులను ఆమోదించవద్దని రాష్ట్రపతికి సలహా ఇచ్చినప్పుడు కొన్ని బిల్లులతో భారత రాష్ట్రపతి ఈ అధికారాన్ని వినియోగించవచ్చు.
- **ఉదా:** 1954లో రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు PEPSU అనుమతి ఉపక్రమణ బిల్లులో, అలాగే 1991 ఆర్.వెంకట్రామన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడూ పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు, అలవెన్సులకు సంబంధించిన బిల్లులో అబ్సల్యూట్ వీటోను వినియోగించారు. (రాష్ట్రపతి పూర్వ అనుమతి లేకుండా ప్రవేశపెట్టారు)
- రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను ప్రకరణ 200 ప్రకారం సందర్భంలో రాష్ట్రపతి తన ఆమోదాన్ని నిరాకరిస్తే ఆ బిల్లులు ఎప్పటికి చట్టంగా మారవు.

**క్వాలిఫైడ్ వీటో (Qualified Veto):**

పార్లమెంట్ చేత ఆమోదించబడిన బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపితే ఆ బిల్లును రాష్ట్రపతి తిరస్కరిస్తే రెండవ పర్యాయం అదే బిల్లును 2/3 వంతు మెజార్టీతో ఆమోదించి పంపితే రాష్ట్రపతి/అధ్యక్షుడు తప్పనిసరిగా ఆమోదించాలి. ఆమోదించకపోయినా ఆమోదించిబడినట్లుగా భావిస్తారు. ఈ అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉంది.

**సస్పెన్సివ్ వీటో (Suspensive Veto) :**

పార్లమెంట్ ఒక బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపితే మొదటి పర్యాయం దానిని తిరస్కరిస్తే రెండవ పర్యాయం అదే బిల్లును పార్లమెంట్ సాధారణ మెజార్టీతో తిరిగి పంపితే భారత రాష్ట్రపతి ఆ బిల్లులను తప్పనిసరిగా ఆమోదించాలి. ఆమోదించకపోయినా ఆమోదించబడినట్లుగా భావిస్తారు. ఈ అధికారం భారత రాష్ట్రపతికి ఉంది.

**పాకెట్ వీటో (Pocket Veto) :** బిల్లులు పార్లమెంట్ చేత ఆమోదించబడి రాష్ట్రపతి ఆమోదముద్రకు

పంపినప్పుడు ఆ బిల్లులను తిరస్కరించకుండా పునఃపరిశీలనకు పంపకుండా రాష్ట్రపతి నిరవధికంగా తన నిర్ణయాన్ని వాయిదా వేస్తారు. దీనినే పాకెట్ వీటో అంటారు. ఉదాహరణకు 1986లో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా, జైల్‌సింగ్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు పోస్టల్ బిల్లు విషయంలో వీటో అధికారాన్ని వినియోగించారు.

### ఆర్థిక అధికారాలు – విధులు (Financial Powers) :

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ద్రవ్యబిల్లులకు పూర్వానుమతిని ఇవ్వడం – ప్రకరణ 117 (1)
- ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం – ప్రకరణ 280
- భారత ఆగంతక నిధి రాష్ట్రపతి ఆధీనంలోనే ఉంటుంది. దాని నుంచి పార్లమెంట్ ఆమోదం పొందే వరకు వచ్చే అత్యవసర ఖర్చులకు అడ్వాన్స్ మంజూరు చేయడం – ప్రకరణ 267
- ఆర్థిక సంవత్సర ప్రారంభంలో వార్షిక బడ్జెట్‌ను, సప్లమెంటరీ బడ్జెట్‌ను తన పేరుపై పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి అనుమతినివ్వడం – ప్రకరణ 112

### న్యాయాధికారాలు – విధులు (ప్రకరణ – 72) (Judicial Powers) :

రాజ్యాంగాధినేతగా ఉన్నత న్యాయస్థానాలు విధించిన శిక్షలను నిలిపివేయవచ్చు లేదా శిక్ష అమలు వాయిదా వేయవచ్చు. లేదా ఒక రకమైన శిక్షను మరొక రకంగా మార్చవచ్చు.

- Pardon - Absolving Entire Punishment – క్షమాభిక్ష పెట్టడం
- Remission - Reduction of Sentence - శిక్షను తగ్గించడం
- Commutation - Changing Nature of Sentence - శిక్షలను మార్పు చేయడం
- Reprieve - Postponement of Sentence - శిక్ష అమలు కాకుండా వాయిదా వేయడం
- Respite - Providing relief - శిక్ష నుంచి తాత్కాలిక ఉపశమనం

**ఉదా :** మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చవచ్చు. క్షమాభిక్ష పెట్టే అధికారం ఉంది. ఈ అధికార నిర్వహణలో రాష్ట్రపతికి స్వయం నిర్ణయాధికారం ఉందా లేదా అనేది చర్చనీయాంశం. సాధారణంగా మంత్రి వర్గం సలహాను అనుసరించి ఈ అధికారాలను రాష్ట్రపతి నిర్వహిస్తారు. రాజ్యాంగపరమైన, చట్టపరమైన, ప్రజాసంబంధమైన వ్యవహారాల్లో సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి తీసుకోవచ్చు. (143వ ప్రకరణ). అయితే ఇది సలహా మాత్రమేనని రాష్ట్రపతి దీనికి బద్ధుడు కావలసిన అవసరం లేదు.

### సైనిక అధికారాలు (Military Powers) :

53 (2) ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి భారత ప్రభుత్వ సర్వసైన్యాధిపతి. అతడు త్రివిధ దళాలకు అధిపతి. యుద్ధం ప్రకటించడానికి, సంధి షరతులు చేసుకోవడానికి రాష్ట్రపతికి అధికారం ఉంది. రక్షణ శాఖను

SAKSHI

నిర్వహించే రక్షణ మంత్రిని, రక్షణ మంత్రిత్వ శాఖలోని ముఖ్యమైన అధికారాలని, నియంత్రించడం మొదలైనవి.

**ధౌత్యాధికార విధులు (Dplonates Powers) :**

అంతర్జాతీయ వ్యవహారాలకు ప్రతినిధి. మిత్రదేశాలకు రాయబారులను నియమించడం భారతదేశానికి, ఇతర దేశాలకు మధ్య సంబంధాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయడం. ఐక్యరాజ్యసమితికి భారతదేశ ప్రతినిధులను నియమించడం.

## ఉపరాష్ట్రపతి

భారత రాజ్యాంగంలో 5వ భాగంలో ప్రకరణ 63 నుంచి 69 వరకు ఉపరాష్ట్రపతికి సంబంధించి సమగ్రమైన వివరణ ఉంది. ఈ పదవిని అమెరికా ఉపాధ్యక్షుని పదవితో పోల్చవచ్చు. నిబంధన 63 ప్రకారం భారతదేశానికి ఒక ఉపరాష్ట్రపతి ఉంటారు. భారత రాజ్యాంగ రచనా సంఘం మొదట ఉపరాష్ట్రపతి పదవిని కల్పించలేదు. అయితే రాజ్యాంగ పరిషత్ ముఖ్య సలహాదారైన బి.ఎన్.రావు చొరవ తీసుకొని రాష్ట్రపతి మరణించినా, సెలవు తీసుకున్నా, విధులు నిర్వర్తించే పరిస్థితి లేకపోయినా కొత్త రాష్ట్రపతి ఎన్నికయ్యేంత వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పార్లమెంట్‌లోని సభాధ్యక్షులు ఒక కమిషన్‌గా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వ పరిపాలన కొనసాగించాలని సూచించాడు. ఆ తరువాత జరిగిన చర్చలలో హెచ్.వి.కామత్ మొదలైన వారు ఉపరాష్ట్రపతి పదవిని సృష్టించడానికి కృషి చేశారు.

## ఉపరాష్ట్రపతి – అర్హతలు

ప్రకరణ 66లో ఉపరాష్ట్రపతి అర్హతలు పేర్కొన్నవారు

- భారతీయ పౌరుడై ఉండాలి.
- 35 సంవత్సరాలు నిండి ఉండాలి.
- రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి కావలసిన ఇతర అర్హతలుండాలి.

**షరతులు:** ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే నియోజకగణంలోని 20 మంది సభ్యులు ప్రతిపాదించాలి. మరొక 20 మంది సభ్యులు బలపరచాలి. అలాగే రు. 15,000లు ధరావత్తం చెల్లించాలి.

**ఎన్నిక :** ప్రకరణ 66 ప్రకారం పార్లమెంట్ ఉభయసభల సభ్యులు (నామినేటెడ్‌తో సహా) నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకుంటారు. మౌలిక రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఏర్పాటు ఉండేది. 1961లో 11వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పద్ధతిని మార్చారు.
**పదవీ కాలం:** ప్రకరణ 67 ప్రకారం రాష్ట్రపతి పదవిలోకి ప్రవేశించిన రోజు నుంచి 5 సంవత్సరాలు పదవిలో

SAKSHI

ఉంటాడు. రెండో పర్యాయం పోటీ చేయవచ్చు. ఈ విషయం గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు.

### ఉపరాష్ట్రపతి పదవి – ఖాళీ ఏర్పడే పద్ధతి:

కింది పద్ధతిలో ఉపరాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడుతుంది.

- పదవీ కాలం పూర్తయినపుడు
- రాజీనామా చేసినప్పుడు
- తొలగించినప్పుడు
- సుప్రీంకోర్టు ఉపరాష్ట్రపతి ఎన్నిక తీర్పు చెల్లదని చెప్పినపుడు
- మరణించినపుడు

### తొలగించే పద్ధతి:

ప్రకరణ 67లో పేర్కొన్న పద్ధతి ప్రకారం ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు. ఇది మహాభియోగ తీర్మాన ప్రక్రియ కాదు. ఇది ఒక సాధారణ పద్ధతి. ఉపరాష్ట్రపతి తొలగించడానికి ప్రత్యేక కారణాలను రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. కాని రాజ్యాగం ఉల్లంఘన అనే కారణం మీద తొలగించవచ్చు. తొలగించే తీర్మానాన్ని మొదట రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. 14 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఈ తీర్మానాన్ని రాజ్యసభ మొత్తం సభ్యులతో మెజార్టీ సభ్యుల చేత ఆమోదిస్తే ఆ తరువాత లోక్‌సభ కూడా ఈ తీర్మానానికి అంగీకారం తెలిపతే ఉపరాష్ట్రపతి తొలగించబడతారు.

## ప్రధానమంత్రి – కేంద్రమంత్రి మండలి

భారత రాజ్యాంగంలో 5వ భాగంలో ప్రకరణ 74, 75, 78లో ప్రధానమంత్రి, కేంద్ర మండలికి సంబంధించిన వివరాలను పొందుపర్చారు.

భారత రాజ్యాంగం పార్లమెంటరీ లేదా మంత్రివర్గపాలిత నిర్దేశించింది. పార్లమెంటరీ వ్యవస్థ ముఖ్యలక్షణం రెండు రకాలైన అధిపతులు ఉండడం. రాజ్యాంగపరంగా ఉండే రాష్ట్రపతి, నామమాత్ర అధికారాన్ని కలిగి ఉంటే ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న మంత్రిమండలి అన్ని అధికారాలను చెలాయిస్తుంది.

## ప్రధానమంత్రి – మంత్రి మండలి సమావేశం

ప్రకరణ 75 (1) ప్రకారం ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తాడు. అలాగే ప్రధాని సలహా మేరకు ఇతర మంత్రులు రాష్ట్రపతి చేత నియమించబడతారు.

ప్రకరణ 75 (2) ప్రకారం ప్రధానమంత్రి, మంత్రి మండలి రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకు పదవిలో కొనసాగుతారు. ప్రకరణ 75 (3) ప్రకారం మంత్రులు సంయుక్తంగా లోక్‌సభకు బాధ్యత వహిస్తారు.

**వివరణ:** ప్రధాని నియామకానికి సంబంధించి రాజ్యాంగంలో ప్రత్యేకమైన ప్రక్రియ పేర్కొనలేదు.

పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించిన రాజకీయ పార్టీ నాయకున్ని రాష్ట్రపతి ఆహ్వానించి ప్రధానమంత్రిగా నియమించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని కోరతాడు.

అయితే లోక్‌సభలో ఏ రాజకీయ పార్టీకి నిర్దిష్టమైన మెజారిటీ సీట్లు లభించనప్పుడు రాష్ట్రపతి తన విచక్షణాధికారంను ఉపయోగించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచే రాజకీయ పార్టీ లేదా పార్టీల కూటమి నాయకుణ్ణి ప్రధానిగా నియమించి మెజార్టీ నిరూపించుకోమని కోరలేరు.

ఉదాహరణకు 1979లో నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు, చరణ్‌సింగ్‌ను ప్రధానిగా నియమించడం కొంత వివాదానికి దారి తీసింది. అయితే చరణ్‌సింగ్ లోక్‌సభ సమావేశాలకు హాజరు కాకుండానే రాజీనామా చేశారు.

ఈ విధంగా లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీలు లేకుండా 1989లో వి.పి.సింగ్, 1990లో చంద్రశేఖర్, 1991లో పి.వి. నరసింహారావు, 1996లో ఎ.బి.వాజ్‌పేయి, 1996లో దేవెగౌడ, 1997లో ఎకె.గుజ్రాల్ తిరిగి 1998లో ఎ.బి.వాజ్‌పేయి, 2004, 2009లో కూడా బిల్లులను ప్రతిపాదనలను మంత్రిమండలి పునఃపరిశీలనకు పంపవచ్చు. ఈ పర్యాయం తప్పనిసరిగా తన ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుంది. మంత్రి మండలి నిర్ణయానికనుగుణంగా వ్యవహరించాలి లేదా అనే ప్రశ్నే తలెత్తదు. రాష్ట్రపతి తప్పనిసరిగా మంత్రిమండలి నిర్ణయాన్ని పాటించాల్సి ఉంటుంది.

## మంత్రుల రకాలు – మంత్రిమండలి సంఖ్య

ప్రకరణ 75 ప్రకారం ప్రధాని సలహా మేరకు మంత్రి మండలిని రాష్ట్రపతి నియమిస్తాడు. మంత్రిమండలి సంఖ్య గురించి కాని, మంత్రుల వర్గీకరణను గురించి గాని, మౌలిక రాజ్యాంగంలో ప్రస్తావన లేదు. అయితే 2003లో 91వ రాజ్యాంగం ద్వారా మంత్రిమండలి సంఖ్యను నిర్ణయించడం జరిగింది. ఈ సవరణ ప్రకారం కేంద్రంలోని మంత్రిమండలి సంఖ్య లోక్‌సభ మొత్తం సభ్యులలో 15% మించరాదు అనే గరిష్ట పరిమితిని విధించారు. అంటే మంత్రిమండలి సంఖ్య 83కి మించరాదు.

### మంత్రుల రకాలు:

1949లో గోపాలస్వామి అయ్యంగార్ సిఫారసులు మేరకు, మంత్రులను మూడు రకాలుగా వర్గీకరించడం జరిగింది. ఇది పరిపాలనా సౌలభ్యం కోసం చేసిన వర్గీకరణ మాత్రమే. దీనికి రాజ్యాంగబద్ధత లేదు.

1. క్యాబినెట్ మంత్రులు
2. స్టేట్ మంత్రులు
3. డిప్యూటీ మంత్రులు

**క్యాబినెట్ మంత్రులు:** క్యాబినెట్ అనే పదాన్ని 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా నిబంధన 352లో చేర్చారు కాని మంత్రిమండలిని గురించి వివరించే ప్రకరణ 75లో కాదు. క్యాబినెట్ మంత్రులు తన శాఖకు

అధిపతులుగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ముఖ్యమైన శాఖలైన రక్షణ, ఆర్థిక, హోం, రైల్వే, వ్యవసాయం మొదలగు వాటికి క్యాబినెట్ మంత్రులుంటారు. అన్ని ముఖ్య నిర్ణయాలు ప్రధానమంత్రి నేతృత్వంలో క్యాబినెట్ తీసుకుంటుంది. క్యాబినెట్‌కు కేంద్రమంత్రి మండలిలో చాలా విలువ ఉంటుంది. వారానికి ఒకసారి సమావేశం కావాల్సి ఉంటుంది.

**ఆంతరంగిక క్యాబినెట్ (Inner Cabinet):** క్యాబినెట్ మంత్రుల్లో అతి ముఖ్యమైన వారు ప్రధానమంత్రితో సన్నిహితంగా చాలా తక్కువ క్యాబినెట్ మంత్రులు ఉంటారు. వీరు ప్రధానితో తరచూ కలుస్తూ కీలకమైన నిర్ణయాలు చేస్తుంటారు. మైఖేల్ బ్రెష్టర్ అనే రచయిత దీనినే సూపర్ క్యాబినెట్‌గా వర్ణించారు.

**కిచెన్ క్యాబినెట్ (Kitchen Cabinet) :** ప్రధానమంత్రి తన అధికార వినియోగ సందర్భంలో తన సమీప బంధువులు కుటుంబ సభ్యులు కొంత ప్రభావాన్ని చూపుతారు. ఆ వ్యక్తుల సమూహాన్నే కిచెన్ క్యాబినెట్ అంటారు.

**స్టేట్ మంత్రులు:** కేంద్రంలో కొన్ని శాఖలను ఈ రకమైన మంత్రులు స్వతంత్రంగా నిర్వహిస్తూ విధి నిర్వహణలో ప్రధానికి నేరుగా జవాబుదారీగా ఉంటారు. మంత్రిత్వ శాఖలోని కొన్ని విభాగాలకు వీరికి ఇండిపెండెంట్ చార్జ్ కూడా ఇవ్వవచ్చు. క్యాబినెట్ మంత్రులకు వీరిపై అజమాయిషి ఉండదు.

**డిప్యూటీ మంత్రులు:** క్యాబినెట్ మంత్రులకు సహాయపడేందుకు నియమించబడే మంత్రులను డిప్యూటీ అంటారు. వీరికి ఎలాంటి స్వతంత్ర ప్రతిపత్తి ఉండదు. ప్రస్తుతం డిప్యూటీ మంత్రులను నియమించడం లేదు.

**పార్లమెంటరీ కార్యదర్శులు:** వీరు సహాయకారులుగా పనిచేస్తారు. మంత్రిమండలిలో అంతర్భాగమే కాని ప్రస్తుతం ఈ వ్యవస్థను పాటించడం లేదు.

**క్యాబినెట్ ప్రాముఖ్యత:** కేంద్రమండలిలో క్యాబినెట్‌ను అత్యంత ముఖ్యమైన పాత్ర ఉంటుంది. ఆధునికా కాలంలో క్యాబినెట్ ప్రాముఖ్యతను వర్ణించడానికి ‘‘క్యాబినెట్ నియంతృత్వం’ (Cabinet Dictatorship) అనే పదాన్ని కూడా వాడుతున్నారు.

**దీని ముఖ్య విధులు:**

- దేశంలో అత్యున్నతమైన నిర్ణాయక మండలి.
- కేంద్ర ప్రభుత్వంలో అన్ని నియామకాలు, పథకాలు, క్యాబినెట్ నిర్ణయం ప్రకారమే జరుగుతాయి.
- రాష్ట్రపతికి విధుల నిర్వహణలో సలహాలిస్తుంది. వీటిని రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలి.
- పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి వాటిని ఆమోదించే విధంగా చర్యలు తీసుకుంటుంది.

SAKSHI

- విదేశాంగ విధానం అంతర్జాతీయ ఒప్పందాలలో క్యాబినెట్ తుది నిర్ణయం.

## మంత్రి మండలి సంయుక్త బాధ్యత, వ్యక్తిగత బాధ్యత
## Collection of Individual Responsibility

పార్లమెంటరీ ప్రభుత్వ అత్యంత ముఖ్య లక్షణం సంయుక్త బాధ్యత. ప్రకరణ 75 ప్రకారం మంత్రులందరూ సంయుక్తంగా లోక్‌సభకు బాధ్యత వహిస్తారు. అంటే లోక్‌సభ విశ్వాసం ఉన్నంతవరకే వారు పదవిలో కొనసాగుతారు. వారు చేసిన తప్పొప్పులకు లోక్‌సభ ద్వారా ప్రజలకు బాధ్యత వహిస్తారు. మంత్రిమండలిలో ఒక మంత్రిపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి అందరు బాధ్యత వహించాల్సి ఉంటుంది. క్యాబినెట్ తీసుకున్న నిర్ణయానికి మంత్రులందరూ కట్టుబడాలి. మంత్రిమండలి నిర్ణయాలకు, రహస్యాలను బహిరంగపరచరాదు. మంత్రిమండలి నిర్ణయాన్ని విభేదించే మంత్రి సాధారణంగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. 1953లో డా.బి.ఆర్ అంబేద్కర్ హిందుకోడ్ బిల్లుల విషయంలో ప్రభుత్వంతో విభేదించి తన మంత్రిమండలికి రాజీనామా చేశారు.

**వ్యక్తిగత బాధ్యత:** ప్రకటన 75 ప్రకారం కేంద్ర మంత్రి, రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకే అధికారంలో ఉంటాడు. విశ్వాసం కోల్పోయిన మంత్రిని రాష్ట్రపతి తొలగించవచ్చు. సాధారణంగా ప్రధాని సలహా మేరకే రాష్ట్రపతి మంత్రులను తొలగిస్తాడు. ప్రధానమంత్రి, మంత్రి మండలికి విభేదించే ఏ మంత్రినైనా రాజీనామా చేయమని ప్రధాని కొనవచ్చు. సంయుక్త బాధ్యత నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకుంటారు.

**క్యాబినెట్ కమిటీలు:** క్యాబినెట్ పనిభారాన్ని తగ్గించడానికి సంబంధిత విషయాలపైన నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడానికి క్యాబినెట్ మంత్రులతో కూడిన కొన్ని కమిటీలను ఏర్పాటు చేస్తారు. ఇవి రాజ్యాంగేతరమైనవి. వీటికి రాజ్యాంగబద్ధత లేదు. పార్లమెంట్ వ్యవహారాల సూత్రాల నియమం ప్రకారం వీటిని ఏర్పాటు చేస్తారు. వీటిని ప్రధానమంత్రి ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క కమిటీలో ముగ్గురు నుంచి ఎనిమిది మంది సభ్యులుంటారు. సాధారణంగా క్యాబినెట్ మంత్రులుంటారు. కొన్ని సమయాల్లో కమిటీలకు ప్రధానమంత్రి చైర్మన్‌గా ఉంటారు.

అత్యంత ముఖ్యమైన క్యాబినెట్ కమిటీలు

1. రాజకీయ వ్యవహారాల కమిటీ
2. ఆర్థిక వ్యవహారాల కమిటీ
3. నియామకాల కమిటీ
4. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ

పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ తప్ప మిగిలిన కమిటీలకు ప్రధానమంత్రే చైర్మన్‌గా ఉంటారు. రాజకీయ వ్యవహారాల కమిటీని ''సూపర్ క్యాబినెట్''గా వ్యవహరిస్తారు.

SAKSHI

**ఉపప్రధానమంత్రి:**

డిప్యూటీ ప్రధానమంత్రి పదవికి సంబంధించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు కాబట్టి ఈ పదవి రాజ్యాంగేతర పదవి అవుతుంది. రాజకీయ కారణాలు, ప్రాంతీయ రాజకీయాలు ఈ పదవి ఏర్పాటుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఉపప్రధానమంత్రి కూడా మంత్రిమండలిలో అంతర్భాగం. ప్రత్యేక అధికారాలు, విధులు ఉండవు. ఒక క్యాబినెట్ మంత్రి తనకు కేటాయించిన శాఖలను నిర్వరిస్తాడు. ఉపప్రధాని హోదాతో పదవీ ప్రమాణ స్వీకారం చేయవచ్చునని 1989లో కేంద్రమంత్రి వర్గంలో ఉపప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దేవిలాల్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

## ప్రాక్టీస్ బిట్స్

1. కింది వాటిలో ఏది సరైన అంశం కాదు?
ఎ) రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి శాసనసభలో సభ్యత్వం కలిగి ఉండరాదు
బి) రాష్ట్రపతి జీతభత్యాలను ఆర్థిక అత్యవసర పరిస్థితులలో తగ్గించవచ్చు
సి) రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తికి కనీస విద్యార్హత ఉండాలి
డి) పైవన్నీ

2. కింది వాటిలో దేనికి రాజ్యాంగ ప్రతిపత్తి లేదు
ఎ) ఉపప్రధానమంత్రి
బి) ఉపముఖ్యమంత్రి
సి) ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు
డి) పైవన్నీ

3. రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్స్‌కు గరిష్ట కాలపరిమితి?
ఎ) 7 1/2 నెలలు
బి) 6 వారాలు
సి) 14 రోజులు
డి) పైవేవీ కావు

4. ఆర్డినెన్స్ ఎపుడు జారీ చేయవచ్చు?
ఎ) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు
బి) దేశంలో అత్యవసర పరిస్థితి
సి) సుప్రీంకోర్టు ఆదేశించినపుడు

SAKSHI

డి) పైవన్నీ సరైనవే

5. పార్లమెంట్‌ను ఎవరు దీర్ఘకాలిక వాయిదా వేస్తారు?

ఎ) రాష్ట్రపతి

బి) స్పీకర్

సి) రాజ్యసభ అధ్యక్షుడు

డి) పైవేవీ కావు

6. మంత్రిమండలి ఎవరి మెజార్టీ మద్దతు ఉన్నంతకాలం పదవిలో ఉంటుంది?

ఎ) రాజ్యసభ

బి) లోక్‌సభ

సి) రెండు సభలు

డి) ఏ సభ అయినా

7. భారత రాష్ట్రపతి కార్యనిర్వాహక అధికారంలో సరైంది కానిది?

ఎ) ప్రధానమంత్రి తీసుకున్న అన్ని నిర్ణయాలకు రాష్ట్రపతికి తెలియచేస్తుండాలి

బి) రాష్ట్రపతి, మంత్రిమండలి సమావేశాలను కావాలనుకున్నట్లు సమావేశపరుస్తాడు

సి) ఏదేని ఒక మంత్రి నిర్ణయాన్ని మంత్రి మండలి చేత ఆమోదించమని కోరవచ్చు

డి) భారతదేశ పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారాన్ని అతడు అడిగినప్పుడు తెలియపరుస్తుండాలి.

8. భారత రాష్ట్రపతి కార్యనిర్వాహక అధికారంలో సరైంది కానిది?

ఎ) ప్రధానమంత్రి సలహా మేరకు, అన్ని ముఖ్య నియామకాలు రాష్ట్రపతి చేస్తాడు

బి) రాష్ట్రపతి మంత్రి మండలిని ప్రధానమంత్రిని నియమిస్తాడు

సి) రాజ్యసభ చైర్మన్‌లు, సభ్యులను నియమించడానికి, తొలగించడానికి రాష్ట్రపతికి పూర్తి అధికారం ఉంది.

డి) రాష్ట్రపతి రక్షణ దళాల సుప్రీం కమాండర్

9. భారత రాష్ట్రపతి

ఎ) పార్లమెంట్‌లో భాగం

బి) సాంప్రదాయం ప్రకారం రెండు పర్యాయాలు

సి) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తాడు

SAKSHI

డి) పైవన్నీ

10. తాత్కాలిక రాష్ట్రపతిగా పని చేసిన ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

ఎ) ఫక్రూద్దీన అలీ అహ్మద్

బి) హిదయతుల్లా

సి) హెచ్.జె. కానియా

డి) జాకీర్ హుస్సేన్

11. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి?

ఎ) రాజేంద్రప్రసాద్

బి) రాధాకృష్ణన్

సి) సంజీవరెడ్డి

డి) వి.వి. గిరి

12. రాష్ట్రపతిని తొలగించే తీర్మానం ఏ సభలో ప్రవేశపెట్టాలి?

ఎ) రాజ్యసభ

బి) లోక్‌సభ

సి) ఉభయ సభలలో దేనిలోనైన

డి) ఏదీ కాదు

13. రాష్ట్రపతి కోరిక మేరకే ఒక బిల్లును పార్లమెంట్ రెండవసారి పరిశీలించి ఆమోదించి రాష్ట్రపతి ఏమి చేయాలి.

ఎ) రాష్ట్రపతి తప్పక తన ఆమోదముద్ర వేయాలి

బి) తిరిగిబిల్లు సభకు పంపవచ్చు

సి) బిల్లును పరిశీలించమని స్పీకర్‌ను కోరవచ్చు

డి) పై వాటిలో ఏదైనా

14. భారత ఉపరాష్ట్రపతి ఎవరు తొలగిస్తారు?

ఎ) పార్లమెంట్ సాధారణ మెజార్టీతో

బి) పార్లమెంట్ ప్రత్యేక మెజార్టీతో

సి) పార్లమెంట్ 2/3 వంతు మెజార్టీతో

డి) రాజ్యసభ ప్రత్యేక తీర్మానం ద్వారా

SAKSHI

15. క్యాబినెట్ సమావేశానికి

ఎ) క్యాబినెట్ మంత్రులందరరూ హాజరవుతారు

బి) క్యాబినెట్ మంత్రులందరూ హాజరు కావాలని నియమం లేదు

సి) స్టేట్ మంత్రులు హాజరవుతారు

డి) పైవేవీ కావు

16. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేసిన తర్వాత ఎన్ని రోజుల లోపల పార్లమెంట్ దానిని ఆమోదించాలి.

ఎ) తిరిగి సమావేశమైన 6 రోజుల్లో

బి) తిరిగి సమావేశమైన 6 వారాలలో

సి) ఆర్డినెన్స్ వెలువడిన 6 వారాలలో

డి) ఆర్డినెన్స్ వెలువడిన 6 వారాలలో

17. భారత రాజ్యాంగాన్ని అనుసరించి, కేంద్రమంత్రి మండలిలో

ఎ) మంత్రులందరూ సమానులే

బి) మిగిలిన మంత్రి కంటే క్యాబినెట్ మంత్రులు ఉన్నాయి

సి) డిప్యూటీ మంత్రులు, స్టేట్ మంత్రులు కన్నా ఉన్నతులు కాని కాబినెట్ మంత్రులు కన్నా హోదాలో చిన్నవారు

డి) ఏ పోర్ట్‌ఫోలియో లేని మంత్రి హోదాలో అందరి కన్నా కింది స్థానంలో ఉంటుంది.

18. భారత ఉపరాష్ట్రపతి ఎవరికి బాధ్యత వహిస్తాడు?

ఎ) రాష్ట్రపతి

బి) పార్లమెంట్

సి) సుప్రీంకోర్టు

డి) పైవేవీ కావు

19. కింది భారత ప్రధానమంత్రుల కాలక్రమాన్ని గుర్తించండి?

ఎ) ఇందిరాగాంధీ

బి) రాజీవ్ గాంధీ

సి) చరణ్ సింగ్

డి) మొరార్జీ దేశాయ్

ఇ) చంద్రశేఖర్

SAKSHI

ఎఫ్) గుల్జారీలాల్ నందా

20. జతపరచండి.

| | |
|---|---|
| ఎ) ఆర్టికల్ 54 | 1) భారత రాష్ట్రపతి ఎన్నిక |
| బి) ఆర్టికల్ 75 | 2) ప్రధానమంత్రి, మంత్రిమండలి నియామకం |
| సి) ఆర్టికల్ 155 | 3) రాష్ట్ర గవర్నర్ నియామకం |
| డి) ఆర్టికల్ 164 | 4) ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రి మండలి నియామకం |

ఎ) ఎ – 1, బి – 2, సి – 3, డి – 4

బి) ఎ – 1, బి – 3, సి – 2, డి – 4

సి) ఎ – 4, బి – 2, సి – 3, డి – 1

డి) ఎ – 2, బి – 1, సి – 3, డి – 4

21. నూతన అఖిల భారత సర్వీసుకు ఏర్పాటు చేసే అధికారం ఎవరికుంది?

ఎ) ఉపాధి మంత్రిత్వ శాఖ

బి) లోక్ సభ

సి) రాష్ట్రపతి

డి) పార్లమెంట్

22. రాష్ట్రపతి బిల్లుల ఆమోదానికి సంబంధించి కింది వాటిలో ఏది నిజం?

ఎ) రాష్ట్రబిల్లు లేదా ప్రైవేట్ సభ్యుల బిల్లు అయితే పూర్తి వీటోను వినియోగించవచ్చు

బి) రాష్ట్రపతి ఆమోదిస్తే చట్టమవుతుంది

సి) కేంద్ర ప్రభుత్వ బిల్లు విషయంలో అతను సస్పెన్షన్ వీటో అధికారాన్ని వినియోగించవచ్చు

డి) పైవన్నీ

23. రాష్ట్రపతి కార్యనిర్వాహనాధికారానికి సంబంధించి నిజమైంది ఏది?

ఎ) 42వ రాజ్యాంగ సవరణ చట్టం రాష్ట్రపతి క్యాబినెట్ సలహాను తప్పకుండా ఆమోదించాలని చెబుతుంది

బి) క్యాబినెట్ సలహాను రాష్ట్రపతి పునఃపరిశీలనకు పంపేందుకు 44వ సవరణ చట్టం వీలు కల్పించింది

సి) పునఃపరిశీలన తర్వాత ఆ సలహాను రాష్ట్రపతి తప్పకుండా ఆమోదించాలి

డి) పైవన్నీ

SAKSHI

24. ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవడానికి ఏర్పరిచే ఎన్నికల గణంలోని సభ్యులెవరు?
ఎ) పార్లమెంట్‌లోని ఉభయసభల సభ్యులు, రాష్ట్ర విధానసభల సభ్యులు
బి) ఎన్నుకోబడిన పార్లమెంట్‌లోని ఉభయ సభల సభ్యులు
సి) నామినేట్ చేయబడే సభ్యులతో సహ పార్లమెంట్‌లోని ఉభయ సభల సభ్యులు
డి) మొత్తం పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర శాసనసభల సభ్యులు

25. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రెండు పదవులు ఏకకాలంలో ఖాళీ ఏర్పడినపుడు ఎవరు తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు?
ఎ) భారత అటార్నీ జనరల్
బి) కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్
సి) లోక్‌సభ స్పీకర్
డి) భారత ప్రధాన న్యాయమూర్తి

26. ప్రధానమంత్రి నియామకానికి సంబంధించి సత్యం కానిది ఏది?
ఎ) పార్లమెంట్‌లో సభ్యత్వం లేని వ్యక్తి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు.
బి) పార్లమెంట్ విశ్వాసం పొందగలడని తను విశ్వసించని వ్యక్తిని రాష్ట్రపతి ఆహ్వానిస్తాడు
సి) స్పష్టమైన మెజార్టీ ఉన్న పార్టీ నాయకుణ్ణి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు
డి) పైవేవీ కావు

27. రాష్ట్రపతి ప్రభుత్వాన్ని ఏర్పటు చేయవలసిందిగా ఆహ్వానిస్తారు
ఎ) ఎవరైతే లోక్‌సభలో స్పష్టమైన మెజార్టీ కలిగి ఉంఆరో
బి) ఎవరైతే రాజ్యసభ విశ్వాసాన్ని పొందుతారో
సి) ఎవరైతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరో
డి) ఎవరైతే కేంద్ర, రాష్ట్ర, శాసనసభల విశ్వాసాన్ని పొందుతారో

28. కింది పద్ధతుల ద్వారా ఉపరాష్ట్రపతిని తొలగించవచ్చు
ఎ) మహాభియోగ తీర్మానాన్ని ముందుగా లోక్‌సభలో ప్రవేశపెట్టాలి
బి) మహాభియోగ తీర్మానాన్ని ముందుగా రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి
సి) మహాభియోగ తీర్మానాన్ని ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రవేశపెట్టాలి
డి) పైవన్నీ

SAKSHI

29. ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించి సరికాని వ్యాఖ్యలను గుర్తించండి

ఎ) రాజ్యాంగరీత్యా ఉపరాష్ట్రపతికి జీతం ఉండదు

బి) ఉపరాష్ట్రపతి కొన్ని కేంద్ర విద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తారు

సి) రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లు కంటే ఎక్కువ సార్లు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ పడరాదు

డి) రెండుసార్లు ఉపరాష్ట్రపతి పదవిని చేపట్టింది ఎస్ రాధాకృష్ణన్

30. ప్రధానమంత్రి ఎగువసభకు చెందిన వాడయినట్లయితే

ఎ) అవిశ్వాస తీర్మానంపై తనకు అనుకూలంగా తను ఓటు వేసుకునే వీలు లేదు

బి) దిగువ సభలో బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఉండదు

సి) దిగువ సభకు ఎన్నిక కావలసి ఉంటుంది

డి) పైవన్నీ

31. భారతదేశ ప్రథమ ఉపప్రధాని ఎవరు?

ఎ) వల్లభాయ్ పటేల్

బి) లాల్ బహదూర్ శాస్త్రి

సి) అంబేద్కర్

డి) గాంధీ

32. ప్రధానమంత్రి సూర్యుడయితే, సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలే మంత్రులు – దీనిని వ్యాఖ్యానించిందెవరు?

ఎ) హెచ్.జె.లాస్కి

బి) వెవర్ జెన్నింగ్స్

సి) మన్రో

డి) అంబేద్కర్

33. ఏ కమిటీ సూపర్ క్యాబినెట్‌గా వ్యవహరిస్తుంది?

ఎ) రాజకీయ వ్యవహార కమిటీ

బి) ఆర్థిక వ్యవహారాల కమిటీ

సి) నియామకాల కమిటీ

డి) పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ

34. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రిమండలి మధ్య సంబంధం?

SAKSHI

ఎ) రాజ్యాంగపరమైంది

బి) చట్టపరమైంది

సి) న్యాయపరమైంది

డి) ఏదీ కాదు

35. ప్రధానమంత్రి మరణించినపుడు మంత్రిమండలి

ఎ) రద్దవుతుంది

బి) రద్దు కాదు

సి) పునర్ వ్యవస్థీకరించబడుతుంది

డి) ఏదీ కాదు

36. రాజ్యాంగపరంగా మంత్రులు

ఎ) 3 రకాలు

బి) అందరికీ సమాన ప్రతిపత్తి ఉంటుంది

సి) క్యాబినెట్ మంత్రులకు ఎక్కువ అధికారాలుంటాయి

డి) పైవన్నీ

## KEY

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. డి | 2. డి | 3. ఎ | 4. ఎ | 5. ఎ | 6. బి |
| 7. బి | 8. సి | 9. డి | 10. బి | 11. సి | 12. సి |
| 13. ఎ | 14. సి | 15. బి | 16. బి | 17. ఎ | 18. బి |
| 19. ఎ | 20. ఎ | 21. డి | 22. డి | 23. డి | 24. సి |
| 25. డి | 26. ఎ | 27. ఎ | 28. బి | 29. సి | 30. ఎ |
| 31. ఎ | 32. సి | 33. ఎ | 34. ఎ | 35. ఎ | 36. బి |

SAKSHI